
భూ తగాదాలతో
**కిడ్నాప్, హత్యాయత్నం**
సినీ నిర్మాత అనుచరుల ఘాతుకం
పోలీసుల అదుపులో నిందితులు
పుల్కల్ మండలం గొంగ్లూర్‌లో ఘటన
7

# పంతం పట్టి రగ్బీ నేర్చి..

పల్లె బిడ్డల పట్టుదల

వసతులు లేకపోయినా ఆత్మస్థైర్యంతో ముందడుగు

పొలాలే మైదానం.. మట్టిలోనే శిక్షణ

అకాడమీ టీంలను మట్టికరిపించి జాతీయస్థాయికి

సత్తా చాటుతున్న చాప్టా.కె విద్యార్థులు



రగ్బీ క్రీడను సినిమాల్లో చూడటమే కానీ మన దగ్గర ఆడటమే అరుదు.. అందులోనూ గ్రామాల్లో అంతగా ఆదరణ లేని క్రీడ ఇది.. కానీ, ఓ మారుమూల పల్లెటూరి విద్యార్థులు పట్టుదలతో రగ్బీ క్రీడలో శిక్షణ పొంది సత్తాచాటారు. కొత్తగా ఏదైనా నేర్చుకుంటారా అని టీచర్లు అడగటమే తరువాయి శిక్షణకు సిద్ధమయ్యారు. సొంతూరిలో కోచ్ లేకపోవడంతో ప్రతీరోజు కిలోమీటర్లు ప్రయాణించి ఆటను నేర్చుకున్నారు. తమ స్కూల్‌లో గ్రౌండ్ కూడా లేకపోవడంతో పొలాన్ని ఆట స్థలంగా మార్చి, మట్టిలోనే ప్రాక్టీస్ చేశారు. తొలి ప్రయత్నంలోనే అకాడమీల్లో శిక్షణ పొందిన పెద్దపెద్ద టీములను మట్టికరిపించి పతకాలు సాధించారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభచూపి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఇదంతా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం చాప్టా.కె ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయగాథ..

7లో



చాప్టా.కె ఉన్నత పాఠశాలలోని చిన్న మైదానంలో రగ్బీ ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థినులు



# 9 రోజులే




## నెలాఖరుకు పన్ను వసూలు లక్ష్యం నెరవేరేనా?

## వంద శాతం పూర్తిచేయాల్సిందేనని ఉన్నతాధికారుల వార్నింగ్

## సంగారెడ్డి జిల్లాలో షోకాజ్ నోటీసులు

## బెంబేలెత్తుతున్న బల్దియా సిబ్బంది

సంగారెడ్డి టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను ఈ నెల 31వ తేదీ లోగా వసూలు చేయకుంటే చర్యలు తప్పవని ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ ఇప్పటికే పదుల సంఖ్యలో బల్దియా సిబ్బంది, అధికారులకు షోకాజ్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో బల్దియా సిబ్బంది మొండి బకాయిలపై కఠినంగా వ్యవహరిస్తున్నారు.

**సంగారెడ్డి జిల్లాలో..**

నెలాఖరులోగా వంద శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. గడువు 9 రోజులు మాత్రమే ఉండగా జహీరాబాద్, సదాశివపేట మున్సిపాలిటీల పరిధిలో సగం కూడా పూర్తికాలేదు. వారం రోజులుగా కష్టపడితే సంగారెడ్డిలో 60 శాతం వసూలు చేశారు. ఆస్తిపన్ను వసూళ్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన జహీరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట మునిసిపల్ కమిషనర్లు, మేనేజర్లతో పాటు 48 మంది బిల్ కలెక్టర్లకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో బల్దియా అధికారులు, సిబ్బంది బెంబేలెత్తుతున్నారు. లక్ష్య సాధన కోసం శ్రమిస్తున్నారు. సంగారెడ్డి గ్రేడ్ వన్ మునిసిపల్ పరిధిలో 60 శాతం పన్ను వసూలు చేయగా, జహీరాబాద్, సదాశివపేటల్లో సగం కూడా వసూలు చేయలేకపోయారు. సంగారెడ్డిలో 22,605 గృహాలు, వాణిజ్య వ్యాపార కేంద్రాలు ఉండగా, వాటి నుండి ప్రతీ ఏటా రూ.14.22 కోట్ల ఆస్తిపన్ను రావాల్సి ఉంది. ఇక్కడ ఇప్పటి వరకు రూ.8.40 కోట్లు వసూలు చేసి ఫర్వాలేదనిపించారు. అయితే, ఈ పట్టణంలో 137 ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు ఉండగా, వీటి నుండి ప్రతీ ఏటా రూ.4.53 కోట్లు ఆస్తిపన్ను రూపంలో ఆస్తిపన్ను రావాల్సి ఉండగా, ఇప్పటి వరకు కేవలం రూ.15.75 లక్షలు మాత్రమే వసూలు చేశారు. సదాశివపేటలో ఏటా రూ.11.43 కోట్లు ఆస్తిపన్ను రావాల్సి ఉండగా, ఇప్పటి వరకు కేవలం రూ.3.60 కోట్లు మాత్రమే వసూళ్లయ్యాయి. 105 ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల నుంచి రూ.4.05 కోట్లు పన్నులు రావాల్సి ఉండగా ఈసారి రూపాయి కూడా వసూలు చేయకపోవడం గమనార్హం. జహీరాబాద్‌లో 19,100 నిర్మాణాల నుంచి రూ.16 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.5.10 కోట్లు వసూలయ్యాయి. జిల్లాలోని నారాయణఖేడ్, అందోలు-జోగిపేట, అమీన్‌పూర్, ఐడీఏ బొల్లారం, తెల్లాపూర్ మున్సిపాలిటీల్లో 75 శాతానికి పైగా పన్నులు వసూలు చేశారు.

**మెదక్ జిల్లాలో..**

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల్లో పన్ను వసూలు వేగంగా సాగుతోంది. మెదక్ మున్సిపాలిటీలో 12,139 భవనాల నుంచి రూ. 5.57 కోట్ల పన్నులు రూపేణ రావాల్సి ఉంది. ఇప్పటివరకు రూ. 4.10 కోట్లు వసూలు చేశారు. తూప్రాన్‌లో 6,598 నిర్మాణాల నుంచి 2.80 కోట్లు రావాల్సి ఉండగా రూ. 2.03 కోట్లు వసూలు చేశారు. నర్సాపూర్‌లో 4,873 ఆస్తుల నుంచి రూ.3.50 కోట్లకు గాను రూ. 2.72 కోట్లు వసూలైంది. జిల్లాలోనే అత్యల్పంగా రామాయంపేటలో రూ. 87 లక్షలు వసూలు చేశారు. ఈ మున్సిపాలిటీ పరిధిలో 5,524 భవనాలుండగా రూ. 1.56 కోట్ల పన్నులు రావాల్సిఉంది. జిల్లాలో మున్సిపాలిటీలవారీ మెదక్ 73 శాతం, తూప్రాన్ 73 శాతం, నర్సాపూర్ 78 శాతం పన్నులు వసూలు కాగా, రామాయంపేట 56 శాతంతో చివరలో నిలిచింది.

## పన్ను చెల్లించని సరస్వతీ శిశుమందిరం సీజ్

జహీరాబాద్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ పట్టణంలో రూ.28లక్షల ఆస్తిపన్ను బకాయి ఉన్న సర్వతీశిశుమందిరాన్ని శనివారం సీజ్ చేసినట్టు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు తెలిపారు. పట్టణంలో వివిధ రకాల ట్యాక్సులు పెద్దమొత్తంతో పేరుకుపోయినందున వసూలుకు కఠిన చర్యలు తీసుకుంటునట్లు పేర్కొన్నారు. ఇందులోభాగంగా సర్వతీ శిశుమందిరాన్ని సీజ్ చేసినట్లు తెలియజేశారు. పన్నులు చెల్లిస్తేనే పట్టణ ప్రగతి సాధ్యమవుతుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. కాగా, సరస్వతీ శిశుమందిరాన్ని సీజ్ చేయడంపై హిందూ సంఘాల నాయకులు మండిపడ్డారు.



వెల్దుర్తి మండలం శెట్టిపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్‌పై విరిగి పడ్డ స్తంభం



నాగల్‌గిద్ద మండలం గోవిందనాయక్ తండాలో పిడుగుపాటుకు మృతిచెందిన గేదె, జీవాలు



కోహీర్ మండలం పోతిరెడ్డిపల్లిలో నేలకొరిగిన జొన్న పంటను చూపుతున్న రైతు

# గాలివాన భీభత్సం

- మెతుకుసీమలో జొన్న, మక్క మామిడి పంటలకు నష్టం
- విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, ఎగిరిపోయిన ఇళ్ల పైకప్పులు

మెదక్ జిల్లాలో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి పలు పంటలకు నష్టం వాటిల్లింది. ఉరుములు, మెరుపులతో కూడి వాన భీభత్సం సృష్టించింది. పొట్టకొచ్చిన వరి నేలకొరిగింది. మామిడి కాత నేల రాలింది. పలుచోట్ల ఇళ్లపై రేకుల పైకప్పులు ఎగిరిపోయాయి. మెదక్, చిన్నశంకరంపేట, రామాయంపేట, నిజాంపేట, తూప్రాన్, వెల్దుర్తి, చేగుంట, హవేళీఘనపూర్, పాపన్నపేట, కొల్చారం, నర్సాపూర్, కౌడిపల్లి, శివంపేట, అల్లాదుర్గం, పెద్దశంకరంపేట, టేక్మాల్ తదితర మండలాల్లో పంటలకు పాక్షికంగా నష్టం వాటిల్లింది. వ్యవసాయ అధికారుల అంచనా ప్రకారం జిల్లావ్యాప్తంగా 142 మంది రైతులకు చెందిన 131 ఎకరాల్లో పంటలకు నష్టం జరిగింది. కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి వద్ద పలు షాపులు ధ్వంసమయ్యాయి. కరెంటు స్తంభాలు విరిగిపడడంతో వెంకటాపూర్‌కు చెందిన రాములు కాళ్లు విరగడంతో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చిన్నశంకరంపేట మండలం సూరారంలో ఇల్లు కూలిన బాధితులను మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్, కోహీర్, ఝరాసంగం తదితర మండలాల్లో వర్షం కురిసింది. జొన్న, మామిడి పండలకు నష్టం వాటిల్లింది. గాలిదుమారానికి చెట్లు, స్తంభాలు విరిగిపడ్డాయి. కోహీర్ మండలంలో 380 ఎకరాలలోని జొన్న పంటలు పూర్తిగా నేలకొరిగాయి. నాగల్‌గిద్ద మండలం గోవిందనాయక్ తండాలో పిడుగుపాటుకు పశువులను మేపుతున్న మహిళ ఫులిబాయికి గాయాలయ్యాయి. ఒక గేదె, జీవాలు మృత్యువాత పడ్డాయి.

-ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్, మార్చి 22



చేగుంట మండలం మక్కరాజుపేటలో నేలకొరిగిన మొక్కజొన్న



వెల్దుర్తి మండలం బండపోసన్‌పల్లి కూలిన భారీ వృక్షం

## రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:34 (ఆదివారం సాయంత్రం)

సహర్: 4:55 (సోమవారం ఉదయం)

## బోరంచను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దండి

**శాసనసభలో కోరిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): బోరంచ నల్లపోచమ్మ ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం శాసనసభ బడ్జెట్ సమావేశాల జీరో అవర్‌లో ఆయన మాట్లాడారు. ఖేడ్ నియోజకవర్గంలోని బోరంచ.. కర్ణాటక, మహారాష్ట్రల సరిహద్దుల్లో మంజీరానది తీరాన అద్భుతమైన ప్రకృతి మధ్యన కొలువై ఉందని పేర్కొన్నారు. ఆలయానికి నిత్యం 2 వేల మంది వస్తారని, జాతర సమయంలో 2 లక్షల మంది వస్తుంటారని తెలిపారు. పక్కనే 500 సంవత్సరాల క్రితం నిర్మించిన సంగమేశ్వర ఆలయం, అటవీ ప్రాంతం ఉందని, బసవేశ్వర ఎత్తిపోతలు నిర్మిస్తున్నారని తెలియజేశారు. మెదక్ చర్చి నుంచి 40 కి.మీలు, కర్ణాటకలోని బీదర్ ఖిల్లా 30 కి.మీల దూరంలో ఉన్నాయని వివరించారు. బోరంచ అభివృద్ధికి రూ.15 కోట్లు కేటాయించాలని కోరారు. దీనిపై పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందిస్తూ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

జోగిపేట ఆసుపత్రిలో

## అగ్నిప్రమాదం

జోగిపేటరూరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో, సిబ్బంది, రోగులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆసుపత్రి సర్జికల్ స్టోర్ రూమ్‌లో షార్ట్ సర్క్యూట్ వల్ల భారీగా మంటలు చెలరేగాయి. సర్జికల్ స్టోర్ రూమ్‌లోని మందులు అగ్నికి ఆహుతయ్యాయి. రూ. 9 లక్షల మందులు శుక్రవారం రోజే స్టోర్‌లో ఉంచినట్లు సిబ్బంది వివరించారు. ఆసుపత్రి సిబ్బంది సమాచారంతో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. స్టోర్‌రూం అదే ప్రాంగంణంలోని ప్రధాన ఆసుపత్రి భవనానికి కొంత దూరంలో ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. అగ్ని ప్రమాదంతో ఆసుపత్రిలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. జోగిపేట ఆర్డీవో పాండు, ఎస్‌ఐ పాండు చేరుకొని పరిశీలించారు. నష్టం వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# డుమ్మాలకు చెక్!

- డీఎంహెచ్‌వో పరిధిలోని ఆధార్ బేస్డ్ అటెండెన్స్
- పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, సబ్‌సెంటర్లు, బస్తీ దవాఖానాల్లో అమలుకు సర్కారు చర్యలు
- ఆదేశాలు జారీ చేసిన డైరెక్టర్ ఆఫ్ హెల్త్
- వివరాలు పంపాలని డీఎంహెచ్‌వోకు ఆదేశాలు



సంగారెడ్డి అర్బన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఆరోగ్య కేంద్రాల్లో విధులకు ఎగనామం పెట్టే డాక్టర్లు, సిబ్బందికి చెక్ పెట్టేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్ అమలు చేసేందుకు ఉపక్రమించింది. ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈమేరకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్(డీహెచ్) శుక్రవారం ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్ అమలులో భాగంగా డాక్టర్లు, సిబ్బంది వివరాలు డీహెచ్‌కు పంపాలని డీఎంహెచ్‌వోలకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాస్థాయిలో ఓ నోడల్ అధికారిని నియమించుకోవాలని కూడా డీహెచ్ జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

**డీఎంహెచ్‌వో పరిధిలోని ఆరోగ్య కేంద్రాలు..**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ), 4 యూపీహెచ్‌సీలు, 19 బస్తీ దవాఖానాలు, 70 పల్లె దవాఖానాలు, 176 సబ్ సెంటర్లు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు)ఉన్నాయి. వాటిల్లో వివిధ హోదాల్లో సుమారు 1,700 మంది వరకు పనిచేస్తున్నారు. ఇకపై వారందరికీ ఆధార్ బేస్డ్ అటెండెన్స్ నమోదు చేయనున్నారు.

**ఇష్టానుసారంగా విధులు**

జిల్లాలోని మెజారిటీ ఆరోగ్య కేంద్రాల్లో సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలున్నాయి. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో ఆఫీస్ నుంచి నిత్యం ఉదయం, సాయంత్రం వీడియోకాల్ అటెండెన్స్ ద్వారా హాజరు పరిశీలిస్తున్నా.. అది కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నట్టు విమర్శలున్నాయి. అంతేకాకుండా అడ్డగోలు డిప్యూటేషన్లతో ఎవరు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొన్నది. వీటన్నింటిని చక్కబెట్టేందుకుగాను కొత్త విధానం ఉపయోగపడుతుందని అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

**మిగతా విభాగాల ఉద్యోగుల సంగతేంటి?**

ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసేవారినే కాకుండా డీఎంహెచ్‌వో పరిధిలో పనిచేస్తున్న డాక్టర్లు, ఉద్యోగుల విధులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆయా విభాగాల్లో వివిధ క్యాడర్ల ఉద్యోగులు విధులకు నిత్యం వెళ్లడం లేదనే విమర్శలున్నాయి. చుట్టం చూపుగా వారానికోసారో, లేక నెలకు నాలుగైదు సార్లు వెళ్లి సంతకాలు చేసి వెళ్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అందరికీ ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్ అమలు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలతో
ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల





**సుదర్శన్** 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

| | |
|---|---|
| SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ |
| SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా |
| SVC యాదగిరి - సంతోష్‌నగర్ | సాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి |
| మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ |

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్ |
| ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్ |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి |
| PVR గలేరియా - పంజాగుట్ట | టి.ఎస్.ఆర్ - కొంపల్లి | స్కైమాల్ - సనత్‌నగర్ |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | టివోలి - సికింద్రాబాద్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్ |
| PVR అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ |
| PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్ | |
| INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | | |

| | |
|---|---|
| వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ |
| తారకరామ 70 ఎ/సి - కాచిగూడ | BR హైటెక్ 70 - మాదాపూర్ |
| శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | విజేత 70ఎంఎం ఎ/సి - బోరబండ |
| మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం |
| ప్రశాంత్ 70ఎంఎం - సికింద్రాబాద్ | కృష్ణ సినిమాస్ - ఆలియాబాద్ |
| తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ |
| సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటేదాన్ |
| భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట |
| ముక్తా సెన్సేషన్ - ఖైరతాబాద్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ |
| శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల |
| జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | రాఘవేంద్ర 70 - బీబీనగర్ |
| రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | శెట్టి సినిమాస్ - చౌదరిగూడ |
| నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ | ముకుంద్ 70 - మేడ్చల్ |
| వైజయంతి 70 ఎ/సి - నాచారం | మరియు |
| సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ | మీ అభిమాన థియేటర్లలో |

ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలతో
ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల




**సప్తగిరి** 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

| | |
|---|---|
| SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ | SVC శివశక్తి ఎ/సి - కాప్రా |
| SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC యాదగిరి - సంతోష్‌నగర్ |
| భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట |

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్ |
| ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్ |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి |
| PVR గలేరియా - పంజాగుట్ట | టి.ఎస్.ఆర్ - కొంపల్లి | స్కైమాల్ - సనత్‌నగర్ |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | టివోలి - సికింద్రాబాద్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్ |
| PVR అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ |
| PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్ | |
| INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | | |

| | |
|---|---|
| కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ |
| తారకరామ ఎ/సి - కాచిగూడ | వైజయంతి 70 ఎ/సి - నాచారం |
| వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | సాయిరంగ 70 - మియాపూర్ |
| శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ |
| అంజలి ఎ/సి - సికింద్రాబాద్ | BR హైటెక్ - మాదాపూర్ |
| తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | విజేత 70 ఎ/సి - బోరబండ |
| సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం |
| భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ |
| సెన్సేషన్ సస్‌షైన్ - ఖైరతాబాద్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ |
| శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట |
| శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | ముకుంద్ 70 - మేడ్చల్ |
| జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | మరియు |
| రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | మీ అభిమాన థియేటర్లలో |

## విజయవంతమైన 2వ వారం




**దేవి** 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

| | |
|---|---|
| SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.30,9.15 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 |
| SVC శివశక్తి 70 - కాప్రా 11.00,2.30,6.00,9.30 | SVC యాదగిరి - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00 |
| SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.30,9.30 | విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 |
| సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 |

| | | |
|---|---|---|
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.00,4.20,7.15,10.30 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,4.30,7.15,7.45,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.45,4.50,7.55,11.00 |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.35,4.40,7.45,10.50 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.00,1.45,4.50,7.50,10.50 | సినిమాస్ - బాలానగర్ 10.40,1.45,4.50,7.55,11.00 |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,10.40,1.45,4.50, 7.05,7.55,10.10,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50 | సినిమాస్ - చందానగర్ 10.40,1.45,4.50,7.55,11.00 |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.30,1.35,4.40,7.45,10.50 | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50 | సినీటౌన్ - మియాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50 |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.15,4.20,7.25,10.30 | మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50 |
| PVR గలేరియా - పంజాగుట్ట 10.20,1.25,4.30,7.35,10.40 | సుధా - శాలిబండ 11.00,2.05,5.10,8.15,11.20 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.45,10.45 |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40,1.45,4.50,7.55,11.00 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.05,4.10,7.15,10.20 | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30 |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00,1.05,4.10,7.15,10.20 | టిఎస్ఆర్ మాల్ - కొంపల్లి 12.00,1.00,4.05,6.25, 7.10,9.30,10.15 | స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.30 |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.10,1.15,4.20,7.25,10.30 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.05,4.30,7.20,10.30 | టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,4.50,7.50,10.50 |
| PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.15,10.20 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.25,10.20 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.10,2.00,4.30,7.30,10.30 |
| PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.10,1.15,4.20,7.25,10.30 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 |
| PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.20 | షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.30,9.30 |
| INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.05,4.10,7.15,7.45,10.20 | ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.25,7.20,10.25 | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 9.40am |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.10,1.15,4.20,7.30,10.40 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.35,4.30,7.25,10.20 | మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,1.00,4.00,7.00,11.00 |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.05,2.10,4.10, 7.15,7.45,10.20,10.50 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20 | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20 |
| | | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.10,2.05,5.00,7.55,10.50 |

| | | |
|---|---|---|
| మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00 | సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15 |
| తారకరామ 70 - కాచిగూడ 11.00am,6.00pm | సెన్సేషన్ సస్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,2.30,6.15,9.30 | BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15 |
| వెంకటరమణపద్మావతి 70ఎంఎం - కాచిగూడ 11.15,2.30,6.30 | శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30 | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00 |
| తాళ్ళూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30 | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 |
| ముక్తా 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00 | లక్ష్మి కమం. ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00 |
| శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30 | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15 | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00 |
| మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30 | అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00 |
| సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00 | రాఘవేంద్ర 70 - బీబీనగర్ 11.00,2.00,6.00,9.00 |
| రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | వైజయంతి 70 - నాచారం 11.00,2.00,6.00,9.00 | ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00 |




**సుదర్శన్** 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,6.00,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 8.00am | సాయిరాం - మల్కాజ్‌గిరి 8.00am

| | | |
|---|---|---|
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.20,7.40,7.00,10.20 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.30,7.30,11.00 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.20,7.30 |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.55,5.00,11.05 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.30,7.30,11.00 | సినిమాస్ - బాలానగర్ 10.30,4.40,10.50 |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.15,1.45,7.30,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,7.40,11.10 | సినిమాస్ - చందానగర్ 10.30,4.40,10.50 |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.05,11.10 | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 12.25,7.25,10.55 | సినీటౌన్ - మియాపూర్ 11.00am,11.00pm |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,4.50,10.55 | మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,4.50,11.10 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00am,11.00pm |
| PVR గలేరియా - పంజాగుట్ట 10.15,4.50,7.15,10.45 | సుధా - శాలిబండ 11.00,5.10,11.00 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 8.00am,11.30am |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,1.30,7.35 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,7.50,11.20 | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,3.30,10.00 |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00,1.15,7.20,10.50 | టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 12.00,3.30,7.00,10.30 | స్కైమాల్ - సనత్‌నగర్ 1.00,7.00 |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.15,4.50,10.55 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.00,1.20,3.40,7.00,10.15 | టివోలి - సికింద్రాబాద్ 10.15am,7.30pm |
| PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.20,1.40,7.20 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.10,1.25,7.30,10.35 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.10pm |
| PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.10,5.00,11.00 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,4.15,10.30 | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 7.40,7.50,8.00,11.15, 2.30,6.15,9.30 |
| PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.15,4.45,7.25 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.10,1.25,7.20,10.30 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.00,6.00 |
| INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.25,7.10,10.40 | ఏషియన్ రాధిక - కాప్రా 10.20am,7.25pm | షా షహెన్‌షా - చింతల్ 8.00,11.15,6.15 |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.10,6.50,10.20 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.20,4.15,7.25 | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.30,4.00,7.30,11.00 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.10,1.15,7.20 | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.25,7.30,10.35 |
| | | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00am,1.30pm |

| | |
|---|---|
| భ్రమరాంబ - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30,9.30 | సెన్సేషన్ సస్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,6.15 |
| రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 8.00am | నర్తకి 70 - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 |
| తారకరామ 70 - కాచిగూడ 11.00,9.00 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 2.15,9.15 |
| కుమార్ 70 - కాచిగూడ 11.30,2.30,6.30,9.30 | రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్ 11.00,6.00 |
| తాళ్ళూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | విజేత 70ఎంఎం - బోరబండ 11.00,9.00 |
| ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00 | జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,6.00 |
| అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | స్వప్న 70 - కాటెదాన్ 11.00,2.00,6.00,9.00 |
| సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,9.00 | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్ 2.30,9.00 |
| భుజంగ 70 - జీడిమెట్ల 11.00,6.00 | |

SUPER HIT నేడే చూడండి




**సంధ్య** 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

| | |
|---|---|
| అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 |
| వెంకటరమణ పద్మావతి 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 | ప్రశాంత్ 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 |
| ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | భుజంగ 70 - జీడిమెట్ల 2.15,9.00 |
| మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | జ్యోతి 70 - ఆర్.సి. పురం 2.15,9.15 |
| | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 2.15,9.15 |
| సెన్సేషన్ సస్‌షైన్ - ఖైరతాబాద్ 2.15,9.15 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,6.15 |
| తాళ్ళూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | విజేత 70 - బోరబండ 2.00,6.00 |
| సుష్మ 70 - వనస్థలిపురం 2.15,9.15 | లక్ష్మి 70 - శంషాబాద్ 11.30,6.00 |

| | |
|---|---|
| ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.10,1.00,8.30,10.30 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.55,4.25,7.40,10.15 |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.25,8.30 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.25,10.40 |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.10,2.20,8.25,11.00 | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30,7.35 |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.25,8.05 | సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,7.25,10.20 |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.15,8.20 | ఏషియన్ రాధిక - కాప్రా 1.20,7.25 |
| PVR గలేరియా - పంజాగుట్ట 11.30,2.15,8.20 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.20,10.30 |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 5.00,11.00 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30,10.35 |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.40,4.45,10.55 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50,11.00 |
| PVR పివిఆర్ - ముసారాంబాగ్ 2.15,8.20 | సినిమాస్ - బాలానగర్ 2.00,8.10 |
| PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.10,10.40 | సినిమాస్ - చందానగర్ 2.00,8.10 |
| PVR అట్రియమ్ - గచ్చిబౌలి 11.10,8.30 | సినీటౌన్ - మియాపూర్ 2.20,8.00 |
| PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 1.45,8.05 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.20,8.00 |
| INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 12.00,8.00 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.35,7.50 | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.30,2.30,10.55 |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.25,8.00,10.30 | స్కైమాల్ - సన్నత్‌నగర్ 4.30,10.00 |
| | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.15,1.45,7.20 |
| INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.30,4.40,10.20 | టివోలి - సికింద్రాబాద్ 2.30,7.50 |
| INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00,5.00,8.00 | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30 |
| మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.20,8.15 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00 |
| సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.20,8.15 | షా షహెన్‌షా - చింతల్ 2.15,9.15 |
| మంత్రామాల్ - అత్తాపూర్ 2.20,8.15 | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| సుధా - శాలిబండ 12.00,8.25 | జె.పి.సినిమాస్ - చందానగర్ 11.00,1.40,10.30 |
| డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,2.20,8.15 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.20,2.50,3.20 |
| టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 3.50,6.25,9.00 | |

PVR - INOX MULTIPLEX
TICKET RATE 112/- (Only For Students)
SUPER HIT నేడే చూడండి
ALL MULTIPLEX SINGLE SCREEN 150/- ONLY




**ఇంద్రనాగేంద్ర** 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30

| | |
|---|---|
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.05,10.25 | టిఎస్ఆర్ మాల్ - కొంపల్లి 7.40pm |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.05pm | సత్యం - అమీర్‌పేట్ 4.25,10.35 |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 7.50pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,4.25 |
| PVR గలేరియా - పంజాగుట్ట 7.55pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15,4.00 | సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,4.40 |
| INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.50pm | ఏషియన్ రాధిక - కాప్రా 4.45,10.50 |
| INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00am 10.20pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.35am |
| | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,2.55,8.20 |
| మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.50 | స్కైమాల్ - సన్నత్‌నగర్ 2.15,7.30 |
| పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.00,7.50,10.50 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am |
| మంత్రామాల్ - అత్తాపూర్ 2.10,11.10 | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40,7.15 |
| డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.20pm | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,2.05 |

SUPER HIT నేడే చూడండి




| | | |
|---|---|---|
| వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00 | శ్రీకృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00 |

| | |
|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | టి.ఎస్.ఆర్ - కొంపల్లి 12.30,9.30 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 3.30pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.40pm |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.20,7.30 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,7.30 |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40,7.30 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,10.25 |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.35,8.30 | సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.30,10.35 |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 5.00,10.40 | ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm |
| PVR గలేరియా - పంజాగుట్ట 4.35,10.55 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.35am |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 2.15,7.25 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30,7.25 |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 8.00,10.40 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50,10.50 |
| PVR పివిఆర్ - ముసారాంబాగ్ 2.00,8.15 | సినిమాస్ - బాలానగర్ 1.50,10.20 |
| PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.00,8.10 | సినిమాస్ - చందానగర్ 1.50,10.40 |
| PVR అట్రియమ్ - గచ్చిబౌలి 12.00,8.15 | సినీటౌన్ - మియాపూర్ 11.30,8.20 |
| PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 2.05,10.55 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.30,8.20 |
| INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 5.30,10.40 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట్ |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,8.00 | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి |
| INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,7.40 | స్కైమాల్ - సన్నత్‌నగర్ |
| INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.20,10.30 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,10.50 | టివోలి - సికింద్రాబాద్ |
| పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,4.55 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15 |
| మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,10.50 | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| సుధా - శాలిబండ 5.10,11.20 | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,4.30,10.35 |
| డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,10.50 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |

SUPER HIT నేడే చూడండి




MYTHRI THEATRES **విమల్** 70ఎంఎం - బాలానగర్
64 channel Dolby AtmosEnjoy 4k Laser Projection Centrally Air Conditioned

MYTHRI THEATRES మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
MYTHRI THEATRES సాయిపూజ 70ఎంఎం - సూరారం
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

| | | |
|---|---|---|
| ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్ |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్ |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట |
| PVR గలేరియా - పంజాగుట్ట | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి |
| PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | టి.ఎస్.ఆర్ - కొంపల్లి | స్కైమాల్ - సనత్‌నగర్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | టివోలి - సికింద్రాబాద్ |
| PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్ |
| PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ |
| INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - బాలానగర్ | |

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

పల్లె బిడ్డల పట్టుదల
పంతం పట్టి..
నెల రోజుల్లోనే రగ్బీ నేర్చి..
వసతులు లేకపోయినా
ఆత్మస్థైర్యంతో ముందడుగు
పాలాలే మైదానం.. మట్టిలోనే శిక్షణ
అకాడమీ టీంలను
మట్టికరిపించి జాతీయస్థాయికి
సత్తా చాటుతున్న చాప్టా.కె విద్యార్థులు

# సై..

నారాయణఖేడ్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సరైన వసతులు.. క్రీడా మైదానం లేకపోయినా పట్టుదల.. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మారుమూల పల్లెటూరు విద్యార్థులు జాతీయస్థాయిలో సత్తాచాటుతున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం చాప్టా.కె ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. సాధారణంగా క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, చెస్, బాస్కెట్‌బాల్, తదితర క్రీడల గురించి అందరికి తెలిసినవే. విద్యార్థులకు కొత్త ఆట ఏదైనా నేర్పించాలని హెచ్‌ఎం, పీడీలు సంకల్పించి రగ్బీ నేర్పించారు. వారి ప్రోత్సాహం, విద్యార్థుల పట్టుదలతో తొలి ప్రయత్నంలోనే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు.

చాప్టా.కె ఉన్నత పాఠశాలలో 352 మంది విద్యార్థులున్నారు. పాఠశాలలో క్రీడామైదానం కూడా లేదు. దీంతో, ఫిజికల్ డైరెక్టర్ మారుతి, హెచ్‌ఎం చందుబట్ల నర్సింహులు పక్కనే పొలాలను చదును చేయించి క్రీడలు నేర్పుతున్నారు. ఆటల్లో వారి ప్రతిభను గుర్తించి కొత్తగా రగ్బీ నేర్పించాలని నిర్ణయించారు. ఈ క్రీడలో ప్రవేశమున్న నారాయణఖేడ్ పట్టణంలోని ఓ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శ్రీనాథ్ సహకారంతో వారికి శిక్షణ ఇచ్చారు. బాలబాలికలు 30 మంది వరకు రోజూ ఆటోలో నారాయణఖేడ్‌కు వచ్చి శిక్షణ పొందుతున్నారు. గత సంవత్సరం నారాయణఖేడ్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటి రాషస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంచిర్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించిన విద్యార్థులు సుమిత్ర, విశాంత్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు.



### రగ్బీ ఆట ఇలా..

రగ్బీ ఆట రెండు రకాలుగా ఆడతారు. 14 సంవత్సరాల లోపు బాలబాలికలు పాల్గొనే ఆటను 'టచ్ రగ్బీ' అంటారు. ఇందులో 7 నుంచి 14 మంది పాల్గొంటారు. 15-19 సంవత్సరాల లోపు వారు పాల్గొనే 'టాకిల్ రగ్బీ'లో 12 మంది ఉంటారు. టీం లీడర్ వద్ద బంతిని లాక్కొని పరుగెత్తి ఆధిపత్యం సాధించడం ద్వారా పాయింట్లు సాధిస్తారు. క్రీడల్లో పాల్గొనేవారికి 10+5+10 నిమిషాల సమయం ఉంటుంది. సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలుగా రగ్బీ పోటీలు నిర్వహిస్తున్నారు. వసతులు కల్పిస్తే మరింత మంది విద్యార్థులు ఈ క్రీడను నేర్చుకునే అవకాశం ఉంటుంది.



నారాయణఖేడ్ మండలం చాప్టా.కె ఉన్నత పాఠశాల విద్యార్థులు రగ్బీ ఆడుతున్న క్రీడాకారులు



రగ్బీలో సత్తా చాటి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందుకుంటున్న చాప్టా.కె, ఈ తక్షిల విద్యార్థులు (ఫైల్)

### విద్యార్థుల ఆసక్తితోనే



కొత్త క్రీడను నేర్చుకోవాలనే విద్యార్థుల ఆసక్తిని గమనించి రగ్బీలో శిక్షణ ఇప్పించడం ప్రారంభించాం. పాఠశాలలో వసతులు లేకపోవడంతో ప్రతి రోజూ నారాయణఖేడ్‌కు పంపించి శిక్షణ ఇప్పించాం. తొలి ప్రయత్నంలోనే మా విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.

- చందుబట్ల నర్సింహులు, హెడ్మాస్టర్, చాప్టా.కె ఉన్నత పాఠశాల

### కొత్త క్రీడలో ప్రోత్సాహం



గ్రామీణ ప్రాంతాల్లో వాలీబాల్, కోకో తదితర క్రీడలంటేనే తెలుసు. కొత్తగా ఏదైనా నేర్చుకుంటారా అని అడిగితే మా విద్యార్థులు ఉత్సాహంగా ముందుకువచ్చారు. అందుకే రగ్బీని పరిచయం చేశాం. బాల బాలికలకు వేర్వేరుగా టీములను చేసి రోజూ నారాయణఖేడ్ వరకు తీసుకువెళ్లి శిక్షణ ఇప్పించాం. ఏడాది గడవకుండానే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది.

- మారుతి, ఫిజికల్ డైరెక్టర్, చాప్టా.కె ఉన్నత పాఠశాల

### టీచర్ల ప్రోత్సాహంతోనే



మా హెడ్మాస్టర్, పీడీ సర్ ప్రోత్సహించడంతోనే రగ్బీ నేర్చుకునేందుకు ముందుకువచ్చాం. తొలిసారి పోటీల్లోనే జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించాం. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యాం. జాతీయస్థాయిలోనూ రాణించి పాఠశాలకు మంచిపేరు తీసుకువస్తాం.

- సుమిత్ర, 9వ తరగతి, చాప్టా.కె ఉన్నత పాఠశాల

### వసతులు ఉంటే మరింత రాణిస్తాం



రగ్బీ ఆట గురించి మా ప్రాంతంలో చాలామందికి తెలియదు. అయినా హెచ్‌ఎం, పీడీ సర్ ప్రత్యేక శ్రద్ధతో నారాయణఖేడ్‌లో శిక్షణ ఇప్పించారు. పాఠశాల ఆవరణలో మైదానం లేకపోవడంతో పొలాల్లోనే ప్రాక్టీస్ చేస్తున్నాం. వసతులు కల్పిస్తే మరింత మంది రాణిస్తారు.

- విశాంత్, 9వ తరగతి, చాప్టా.కె ఉన్నత పాఠశాల

## వేడినీరు ఒంటిపై పడి చిన్నారి మృతి



హన్విక (ఫైల్)

మిరుదొడ్డి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): వేడినీరు ఒంటిపై పడి రెండుసంవత్సరాల 11నెలల చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో శనివారం జరిగింది. మిరుదొడ్డి ఎస్సై పర్షరాములు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన శ్రీశైలం రవళి దంపతుల కుతూరు హన్వికకు నెల 17న స్నానం చేయిస్తుండగా వేడి నీరు పడి తీవ్రగాయాలు అయ్యాయి. చిన్నారిని వెంటనే సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ శనివారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చింతచెట్టుపై నుంచి పడి వ్యక్తి..



కనకయ్య (ఫైల్)

మిరుదొడ్డి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): చింతచెట్టుపై నుండి పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం మండలంలోని అల్వాల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మునేగల కనకయ్య(50) చింత చెట్టుపైకి ఎక్కి చింతపండును కోస్తుండగా, ప్రమాదవశాత్తు జారి పడిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే, ఈ విషయమై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై పర్షరాములు తెలిపారు.

## చెరువు వద్ద అస్తిపంజరం కలకలం

● చనిపోయి 5 నెలలు కావస్తుందని అంచనా

కంది, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి చిమ్నాపూర్ తండా ధర్మసాగర్ చెరువు ఒడ్డున అనుమానాస్పదంగా వ్యక్తి అస్థిపంజరం లభ్యం అయింది. శనివారం పశువులు కాసేందుకు అటుగా వెళ్లిన ఒకరు ఎముకల గూడు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ తన బృందంతో వెళ్లి పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి నల్ల రంగు టీ షర్ట్ ధరించి ఉండగా, దానిపై 07 అనే నెంబర్ ముద్రించి ఉన్నట్లు గుర్తించామన్నారు. మృత దేహం ఎముకలను బట్టి చూస్తే అతడు చనిపోయి సుమారు మూడు నుంచి ఐదు నెలల కాలం కావస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా మిగతా వివరాలను సేకరిస్తున్నట్లు వివరించారు. ఈ వ్యక్తి మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే తన ఫోన్ నంబరు 8712656746 నెంబర్‌కు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

## విద్యుత్ షాక్‌తో రైతు దుర్మరణం



దశరథ (ఫైల్)

వెల్దుర్తి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తాగిలి ఓ రైతు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డె దశరథ (54) శనివారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటర్ ఆఫ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కొడుకు రఘు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య



భువనేశ్వరి(ఫైల్)

పాపన్నపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండల పరిధి కొత్తపల్లిలో వెలుగు చూసింది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఊట్ల దత్తాత్రేయ, భువనేశ్వరి (30) దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. భువనేశ్వరి కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. ఇదే విషయమై తరచూ ఇంట్లో చెప్పేంది. జీవితంపై విరక్తి చెందిన ఆమె శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల షెడ్డుకు ఉన్న ఇనుప పైపుకు చీరతో ఉరి వేసుకుంది. కొంత సమయం తర్వాత ఇంట్లోకి వచ్చిన కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నీట మునిగి వ్యక్తి మృతి

పాపన్నపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): స్నానం చేసేందుకు చెరువులో దిగి ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కట్ట ఏసు (30) పశువుల కాపరి. ఈ నెల 20న పశువులను మేపేందుకు గ్రామ శివారులోకి వెళ్లాడు. స్నానం చేసేందుకు పాత చెరువులోకి దిగి ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు. సాయంత్రానికి పశువులు ఇంటికి రాగా, ఏసు రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికారు. శనివారం చెరువు ఒడ్డున చెప్పులు, దుస్తులు కనిపించగా, స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గాలించగా, మృతదేహం లభ్యమైంది. బంధువు యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో కూలి..

కౌడిపల్లి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో కూలి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మహ్మద్‌నగర్ గేట్ సమీపంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కన్నారం గ్రామానికి చెందిన పానుగంటి సాయిలు (40) గుమ్మడిదలకు కూలి పనులకు వెళ్తుంటాడు. శనివారం ద్విచక్రవాహనంపై పనికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మహ్మద్‌నగర్ గేట్ సమీపంలో మెదక్ వైపు నుంచి వేగంగా వచ్చిన కారు బలంగా ఢీ కొంది. దీంతో సాయిలు అక్కడికక్కడే మృతి చెందాడు.



## హోరాహోరీ

కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

టేక్మాల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో దుర్గమ్మ, పోచమ్మ జాతర ఘనంగా జరుగుతోంది. ఇందులో భాగంగా శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఐదు రోజులుగా ఇక్కడ వివిధ రకాల కుస్తీ పోటీలు నిర్వహిస్తుండగా, జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి మల్లయోధులు తరలి వచ్చారు. కర్ణాటక బీర్దండికి చెందిన హన్మంతు విజేతగా నిలవగా, అతనికి ఐదు తులాల వెండి కడియాన్ని అందజేవారు. పోటీలన తిలకించేందుకు భారీగా జనం వచ్చారు. ఎస్సై రాజేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. జాతరలో భాగంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇవో రాకేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ వెబినార్



సిద్దిపేట కల్చరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) వరల్డ్ వాటర్ డే, వరల్డ్ ఫారెస్ట్‌డే సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ సుస్థిరత, ఆహార భద్రత అనే అంశంపై జాతీయస్థాయి వెబినార్ నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 300 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్న ఈ వెబినార్ కన్వీనర్‌గా డాక్టర్ కొమ్మిడి రాణి వ్యవహరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సునీత అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తలుగా ఎన్‌ఆర్‌ఎస్‌పీ, ఇస్రోకి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ సి. సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. మరో వక్త డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ నుంచి ఆర్జేడీ డాక్టర్ రాజేంద్రసింగ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. అయోధ్యరెడ్డి, కళాశాల సీఈవో డాక్టర్ గోపాల సుదర్శనం, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్, కన్వీనర్‌గా పనిచేసిన డాక్టర్ ఏ శైలజ, కో కన్వీనర్లు డాక్టర్ మిరాజ్ ఫాతిమా,ఆర్ ప్రవంతి, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లుగా డాక్టర్ ఎం. శ్రీనివాస్ డాక్టర్ డి.శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ టి. జగదీశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నను ముంచిన నకిలీ విత్తనాలు

దౌల్తాబాద్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నకిలీ, నాసిరకం విత్తనాలతో నష్టపోయామంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. మొక్కజొన్న పాలు పోయక.. సైజు చిన్నగా రావడంతో వ్యవసాయ అధికారుల వద్దకు పరుగులు పెడుతున్నారు. బాధిత రైతుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణం నుంచి శేరిపల్లికి చెందిన హరిబాబు, కోనాపూర్‌కు చెందిన పంచమి అశోక్‌లు ఓ కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేశారు. పంట పాలు పోయాల్సిన సమయం వచ్చినా.. కంకులు రాకుండా ఒక్కో కంకికి నాలుగు పిలకలు వచ్చి చేను ఎండిపోయింది. పొరుగున ఉన్న రైతుల పంటలు బాగుండగా, తమ పంట ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడి పెట్టి, కష్టపడి సాగు చేస్తే విత్తన దుకాణ యజమాని నిర్వాకం వల్ల నాణ్యత లేని విత్తనాలు అంటగట్టాడని రోరారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు వచ్చి పంటను పరిశీలించారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ఫర్టిలైజర్, విత్తన దుకాణాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలు విక్రయిస్తున్నారని, అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

## 'సమగ్ర మత్స్య అభివృద్ధి'కి అనుకూలం



మాట్లాడుతున్న పిట్టల రవీందర్

సిద్దిపేట కలెక్టరేట్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్ర మత్స్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు అనుకూలంగా ఉందని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు తుపాకుల బాలరంగంతో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాను ఆనుకొని 60 కిలోమీటర్ల పరిధిలో 12 రిజర్వాయర్లు, 133 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యాన్ని ఉందని అన్నారు. దేశ వార్షిక బడ్జెట్లో మత్స్యరంగ అభివృద్ధికి ఐదు సమగ్ర మత్స్య అభివృద్ధికి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిందని, అన్ని రకాల సౌకర్యాలు ఉన్న సిద్దిపేట ఈ సమగ్ర మత్స్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. మత్స్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు స్థానిక పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. సిద్దిపేటలో సమగ్రమత్స్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుతో సుమారు పదివేల మందికి ఉపాధి కలుగుతుందని తెలిపారు. సిద్దిపేట జిల్లా అభివృద్ధికి కీలకంగా మారుతుందన్నారు.

## ఫామ్‌హౌజ్‌లో ఉండేవాళ్లు గజ్వేల్‌కు అవసరమా?

ములుగు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలు గాలికి వదిలి, ఫామ్‌హౌజ్‌లో పడుకునే కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి విమర్శించారు. పోరుబాట పాదయాత్ర శనివారం మండలంలోని వంటిమామిడికి చేరింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆర్‌ఆర్ రమేష్‌రెడ్డి, సయ్యద్ సలీం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ప్రభాకర్‌గుప్తా నర్సారెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్‌ను రెండుసార్లు ముఖ్యమంత్రిగా, మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. అలాంటి వ్యక్తి నియోజకవర్గ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా ఫాంహౌస్‌లో పడుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఆయన వెంటనే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి, నరసింహారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఏకాంబరెడ్డి, కొన్యాల బాల్‌రెడ్డి, ఐలేష్‌యాదవ్, రాములు, కుతాడి శ్రీనివాస్, మహేష్, ముత్యంరెడ్డి, ఆదాస్ మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



నర్సారెడ్డికి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ శ్రేణులు

## అడవిపంది దాడిలో మహిళ మృతి

జహీరాబాద్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): అడవి పంది దాడిలో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం దనసిరి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం జరి గింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన షాహీన్ సుల్తానా(43) భర్త బాబుతో కలిసి పొలం పనులు చేసుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో అడ వి పంది దాడి చేసింది. ఆ సమయంలో భర్త ఎడ్ల బండి తీసుకురావడానికి వెళ్లా డు. వెనుక నుంచి వచ్చిన అడవి పంది ఆమెపై దాడి చేయగా, వెంటనే జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్తుండగా, మార్గమధ్యంలో మృతి చెందింది. గ్రామంలో అడవి పందుల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు అంటున్నారు. గ్రామాన్ని అడవి పందుల బారి నుంచి రక్షించాలని గ్రామస్థులు ఈ సందర్భంగా కోరుతున్నారు.



అప్పుచేసి.. బోర్లు వేసిన రైతు

## నీరు పడకపోవడంతో ఆత్మహత్య



పాల్త జీవుల(ఫైల్)

కౌడిపల్లి, మార్చి (ఆంధ్రజ్యోతి) 22: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కౌడిపల్లి మండల పరిధిలోని కుషాన్‌గడ్డతండాలో జరిగింది. మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం కుషాన్‌గడ్డ తండాకు చెందిన పాల్త జీవుల(50) తన మూడు ఎకరాల్లో వరి వేశాడు. నీరు లేక ఎండిపోతుండడంతో నెల రోజుల క్రితం అప్పు చేసి మూడు బోర్లు వేసినప్పటికీ ఫలితం దక్కలేదు. మొత్తం రూ.5లక్షల వరకు అప్పులు ఉండడంతో తీర్చే మార్గంలేక మనోవేదనకు గురవుతున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి బయటికెళ్లిన జీవుల తిరిగిరాలేదు. శనివారం వెతుకుతుండగా రాజిపేట శివారులోని అటవీ ప్రాంతంలో ఉరేసుకుని కనిపించాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమొదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### గుండెపోటుతో 108 పైలెట్ కన్నుమూత

కౌడిపల్లి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): గుండెపోటుతో 108 పైలెట్ మృతి చెందాడు. కౌడిపల్లి మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ (40) 108 పైలెట్‌గా పని చేస్తున్నాడు. శనివారం ఇంటి వద్ద ఉండగానే గుండెపోటు వచ్చి అక్కడికక్కడే కిందపడి మృతి చెందాడు.

## భూ తగాదాలతో కిడ్నాప్, హత్యాయత్నం

సినీ నిర్మాత అనుచరుల ఘాతుకం

పోలీసుల అదుపులో నిందితులు



గాయపడిన క్రాంతి

పుల్‌కల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): భూ తగాదాలతో యువకుడిని కిడ్నాప్, హత్యాయత్నం చేసిన సంఘటన పుల్కల్ మండలం గొంగ్లూరు గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. జోగిపేట ఏఎంసీ మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్యకు గొంగ్లూరు గ్రామ శివారు సర్వే నంబర్ 794లో ఆరు ఎకరాల భూమి ఉంది. అందులో నుంచి ఎకరన్నర భూమిని విక్రయించాడు. శనివారం ఆయన తన సోదరుడు బాలయ్య, కుమారుడు క్రాంతిలతో కలిసి భూమి వద్దకు వెళ్లారు. ఆ పొలం పక్కన సినీనిర్మాత మేడికొండ వెంకటమురళీకృష్ణ వ్యవసాయ భూమి ఉంది. దీంతో పల్లె సంజీవయ్య విక్రయించిన భూమిని తనకే అమ్మాలని, లేకుంటే కబ్జా చేస్తానని, ఎవరు అడ్డువస్తారో చూసుకుంటానంటూ సినీ నిర్మాత కొంత కాలంగా బెదిరిస్తున్నారు. ఈ క్రమంలో పల్లె సంజీవయ్య తదితరులు రాగా, అక్కడే కాపు కాస్తున్న సినీ నిర్మాత అనుచరులు వారి కళ్లల్లో కారం చల్లి, దాడి చేసి గాయపర్చారు. క్రాంతి కాళ్లు, చేతులను కట్టేసి కళ్లకు గంతలు కట్టి ఆటోలో సింగూరు ప్రాజెక్టుకు వైపు తీసుకువెళ్లారు. దీంతో పల్లె సంజీవయ్య జోగిపేట సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్‌లకు సమాచారం అందించారు. వెంటనే వారు మురళీకృష్ణకు ఫోన్ చేసి క్రాంతిని తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు రావాలని హెచ్చరించారు. కిడ్నాప్ చేసిన వారు క్రాంతిని అదే ఆటోలో గొంగ్లూరు గ్రామానికి వెళ్లారు. అప్పటికే పెద్ద సంఖ్యలో గుమిగూడిన గ్రామస్థులు ఆటోను అడ్డుకుని ఆటోను, దుండగులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

# నీటి సంరక్షణ మన విధి

● సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

● ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్

కొండాపూర్, మార్చి22 (ఆంధ్రజ్యోతి) : నీటి సరంక్షణ మనందరి విధిగా అని సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. శనివారం తేర్పోల్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవంలో భాగంగా జిల్లా భూగర్భ జల వనరుల శాఖ ఆధ్వర్యంలో (సహాయ స్వచ్ఛంద సంస్థ)నిర్వహించిన అవగాహన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలన్నారు. అనంతరం నీటి సంరక్షణకు భాగస్వామ్యం వహిస్తామని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా జల వనరుల శాఖ అధికారి గంగ నర్సింహులు మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు విరివిగా కుంటలు, చెక్‌డ్యాంలు నిర్మించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబ,జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు వైద్యనాథ్, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలరాజ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూ ఏఈ రవి, ఎంఈవో దశరథ్, ఏవో గణేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మండల పరిధి మల్కాపూర్‌లోని పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి లలితకుమారి, తహసీల్దార్ అనిత తదితరులు ఉన్నారు.

### అవగాహన ర్యాలీ..

నిజాంపేట/హత్నూర, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నస్కల్, హత్నూర మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం నీటి ప్రాముఖ్యతను వివరించారు. ముందుగా నీటి రక్షణకై విద్యార్థులతో అవగామన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

## జిల్లాలో పీఎంశ్రీ కింద 40 బెంచ్ మార్క్ స్కూల్స్

సంగారెడ్డి అర్బన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లాలో పీఎంశ్రీ కింద ఏడో విడతగా 40 బెంచ్ మార్క్ స్కూల్స్ ఎంపికయ్యాయి. ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ నెల 25 వ తేదీలోగా సంబంధిత వెబ్‌సైట్‌లో పాఠశాల సమగ్ర వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం పరిశీలించి పీఎంశ్రీ కింద పాఠశాలలను తుది దశకు ఎంపిక చేస్తారు. పీఎంశ్రీ కింద పాఠశాల ఎంపికైన ఒక్కో పాఠశాలకు ఐదేళ్లలో రూ.2 కోట్ల నిధులు విడుదల అవుతాయి. ఆ నిధులను పాఠశాల అభివృద్ధికి వెచ్చిస్తారు. కాగా జిల్లాలో ఇప్పటికే పలు దఫాలుగా 44 ప్రభుత్వ పాఠశాలలు పీఎంశ్రీ కింద ఎంపికైన విషయం తెలిసిందే.

## సర్కారు బడుల నిర్వహణ నిధులు విడుదల

● ఐదు నెలలకు రూ.3.19 కోట్లు

సంగారెడ్డి అర్బన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ నిధులు విడుదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 1213 ప్రభుత్వ పాఠశాలుండగా వాటి నిర్వహణ నిమిత్తం రూ.3.19 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులను కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం విడుదల చేశారు. గతేడాది డిసెంబరు ఈ ఏడాది ఏప్రిల్ వరకు నిర్వహణ నిధులు పూర్తిగా విడుదల చేయడంతో సర్కారు బడులకు ఊరట లభించింది.

## ఇద్దరు పిల్లలతోసహా తల్లి అదృశ్యం



అదృశ్యమైన మహిళ, పిల్లలు (ఫైల్)

నర్సాపూర్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైంది. ఎస్‌ఐ లింగం తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ పట్టణంలోని సునీతాలక్ష్మారెడ్డి కాలనీలో నివాసముంటున్న సిరివెన్నెల అనే మహిళ తన 9, 4 ఏళ్ల వయసు గల పిల్లలను తీసుకుని హైదరాబాద్ శివారు సురారంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో చూపించుకోవడానికి 20వ తేదీన ఉదయం వెళ్లింది. సాయంత్రమైనా తిరిగి రాకపోవడంతోపాటు ఫోన్ స్విచ్‌ఆఫ్ వచ్చింది. దీంతో కంగారు పడ్డ భర్త బంధుమిత్రుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం సాయంత్రం నర్సాపూర్ పోలీసులకు భర్త భూపతిరాజు ఫిర్యాదు చేశారు.

## విద్యార్థి అదృశ్యం



శివ్వంపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన గొల్ల రేవంత్‌కుమార్(16) తూప్రాన్ చైతన్య కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. శనివారం మధ్యాహ్నం పొలం వద్దకు అని చెప్పి వెళ్లిన రేవంత్ తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి మల్లేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

## పరిశ్రమల వ్యర్థాల దహనం

● అవస్థలు పడిన స్థానికులు



పరిశ్రమలో దహనం చేసిన వ్యర్థాలు

శివ్వంపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని దొంతి గ్రామంలో దేవి పస్టనర్స్ ప్రైవేట్ పరిశ్రమలో శనివారం పెద్ద ఎత్తున వ్యర్థాలను తగులపెట్టారు. దీంతో దట్టమైన పొగతో వాయు కాలుష్యంతో ఏర్పడి చుట్టుపక్కల ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. దుర్వాసనతో స్పృహ కోల్పోయామని స్థానికులు జగం సాయి కిరణ్ తదితరులు తెలిపారు. ఈ విషయమై పీసీబీ ఏఈ కుమార్ పతాక్‌ను సంప్రదించగా విచారణ చేపట్టి పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అత్యవసర మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

● మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ అర్బన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి):; జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలల్లో అత్యవసర మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. మరుగుదొడ్లు, తాగునీరు, రూఫ్ లీకేజీ, ప్లంబింగ్, డోర్స్, విండోస్ తదితరవాటికి సంబంధించి మరమ్మతులు చేయించాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల సంక్షేమాధికారులు జగదీష్, జమ్లా నాయక్, చంద్రకళ, నీలిమ, గురుకులాల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెదక్-సిద్దిపేట జాతీయ రహదారిలో తొనిగండ్ల వద్ద ఫారెస్ట్ బ్రిడ్జి కండిషన్‌ను, జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.

## సమస్యలు పరిష్కరించాలని ధర్నా

పెద్దశంకరంపేట, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పెద్దశంకరంపేటలోని దుర్గా భవానీ మందిరం వీధి, రెండోవార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం కాలనీ వాసులు ధర్నా చేశారు. రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి మురుగుకాలువలు పొంగి పొర్లడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దీనికి తోడు మిషన్ భగీరథ నీరు కూడా సక్రమంగా రావడం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### హామీలను అమలు చేయాలి

మునిపల్లి , మార్చి22 (ఆంధ్రజ్యోతి) : జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మునిపల్లి ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. జీపీ వర్కర్ల యూనియన్ మండల కార్యదర్శి రవి, ఉపాధ్యక్షుడు విఠల్, నాయకులు శ్రీనివాస్, దశరథ్, లక్ష్మి పాల్గొన్నారు.

## మురుగు నీటి గుంత పూడ్చివేత



అంగన్‌వాడీ కేంద్రం వద్ద గుంతను పూడ్చివేసిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కోహీర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) మండల కేంద్రమైన కోహీర్ పరిధి సికిందర్‌వాడి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ మురుగునీరు నిలువడంపై ఆంధ్రజ్యోతి దినపత్రికల్లో శనివారం 'అంగన్‌వాడిలోకి అడుగేసేదెట్లా' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు మురుగునీటి గుంతను మట్టితో పూడ్చిచదును చేశారు. పరిసరాలను శుభ్రం చేశారు. దీనిపై కోహీర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ 'ఆంధ్రజ్యోతి'ని ప్రశంసించారు.

## 'పది' పరీక్షకు 41 మంది గైర్హాజరు

సంగారెడ్డి అర్బన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లాలో పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. శనివారం జరిగిన ద్వితీయ భాష పరీక్షకు జిల్లావ్యాప్తంగా 22,404 మంది విద్యార్థులకుగాను 22,363 మంది హాజరుకాగా 41 మంది గైర్హాజరయ్యారు. 99.82 హాజరు శాతం నమోదైంది. జిల్లాలోని కోహీర్, జహీరాబాద్, మొగుడంపల్లి గ్రామాల్లోని పరీక్ష కేంద్రాలను డీఈవో వెంకటేశ్వర్లు పరిశీలించారు.

### పరీక్ష రాస్తుండగా విద్యార్థికి అస్వస్థత

హత్నూర, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్ష రాస్తున్న కొన్యాల గ్రామానికి చెందిన పూజ ఫిట్స్ వచ్చి పడిపోయింది. గమనించిన ఇన్విజిలేటర్ 108 అంబులెన్స్‌ను రప్పించి చికిత్స చేయించగా.. నిమిషాల వ్యవధిలోనే తేరుకొని తిరిగి పరీక్ష రాసింది.

## బీవీఆర్‌ఐటీని సందర్శించిన కెనడా యూనివర్సిటీ ప్రొఫెసర్లు

నర్సాపూర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్‌ఐటీ ఇంజనీరింగ్ కాలేజీని శనివారం కెనడా దేశంలోని న్యూ బ్రున్స్విక్ ప్రభుత్వ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్లు సందర్శించారు. ప్రొఫెసర్ జాన్ ఎ కెర్నా, రోడా బోర్కేలు సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి యూనివర్సిటీ విశిష్టతలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజయ్ దూబె, డైరెక్టర్ లక్ష్మిప్రసాద్, డైరెక్టర్ సతీష్‌చంద్ర, ప్రణీత పాల్గొన్నారు.

## బడే భాయ్ బాటలోనే చోటేమియా

● సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు





సంగారెడ్డిలో సీఎందిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సంగారెడ్డి రూరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : బడే భాయ్ నరేంద్ర మోదీ బాటలోనే చోటే మియా రేవంత్‌రెడ్డి నడుస్తున్నారని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు ఎద్దేవా చేశారు. సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ వద్ద శనివారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ మాదిరిగానే రేవంత్ రెడ్డి కూడా నియంతలా వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని త్వరలో తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు. హైదరాబాద్‌కు వెళ్తున్న కార్మిక నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, సాయిలు, ఉపాధ్యక్షుడు బాగారెడ్డి, నాయకులు భూషణం, ప్రసన్న, విఠల్, లక్ష్మణ్, యాదయ్య, రాజు, నర్సింహులు, ప్రవీణ్, బీంరెడ్డి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

● హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నాకు సంగారెడ్డి నుంచి వెలుతున్న సీపీఎం, సీఐటీయూ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు.

● నర్సాపూర్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించాలని చూస్తే ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం నర్సాపూర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా'

పాపన్నపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ చీఫ్ ఇంజినీర్ బాలస్వామి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షానికి పలు గ్రామాల్లో నేలకూలిన విద్యుత్ స్తంభాలను శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. సుమారు 35 స్తంభాల వరకు విరిగిపడగా, 20 స్తంభాలకు మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని పేర్కొన్నారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డీఈ చాంద్ బాషా, ఏడీఈ శ్రీనివాస్, ఏఈ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు చట్టాలపై అవగాహన

ఐడీఏబొల్లారం మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : బాల్య దశలో బాలికలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఐడీఏబొల్లారం ప్రభుత్వ పాఠశాలలో పోక్సో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐలు రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



డీఎస్పీకి పూల మొక్క అందజేస్తున్న నిర్వాహకులు

## నిజాయతీ చాటిన మహిళా కానిస్టేబుల్

● దొరికిన ఫోన్‌ను బాధితులకు అందజేత



ఫోన్‌ను బాధితులకు అందజేస్తున్న అదనపు ఎస్పీ సంజీవరావు

సంగారెడ్డి క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : దొరికిన ఫోన్‌ను బాధితులకు అప్పగించి తన నిజాయతీ చాటుకున్నారు ఓ మహిళా కానిస్టేబుల్. వివరాల్లోకి వెళ్లితే.... మర్పల్లి మండలం నర్సాపూర్ తండాకు చెందిన బాబ్యా శుక్రవారం మధ్యాహ్నం సంగారెడ్డి పట్టణంలోని ఐటీఐ బస్టాండ్ వద్ద బస్సు ఎక్కుతుండగా తన ఫోన్ పడిపోయింది. సంగారెడ్డి పోలీసు కార్యాలయంలో ఐటీ విభాగంలో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ మమతకు ఆ ఫోన్ దొరికింది. పోలీసు శాఖలోని టెక్నికల్ సపోర్టుతో బాధితుల వివరాలు సేకరించి శనివారం అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు చేతుల మీదుగా తిరిగి అందజేశారు. కానిస్టేబుల్ మమతను అదనపు ఎస్పీ అభినందించారు.

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

● డీవైఎస్‌వో ఖాసీంబేగ్.. ఘనంగా యువజన ఉత్సవం



విజేతలకు జ్ఞాపికను అందజేస్తున్న అధికారులు

సంగారెడ్డి అర్బన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి(డీవైఎస్‌వో) ఖాసీంబేగ్ అన్నారు. సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ నెహ్రూ యువ కేంద్రం సంయుక్తంగా ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల సమన్వయంతో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీవైఎస్‌వో ఖాసీంబేగ్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. జిల్లా నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి రంజిత్‌రెడ్డి ప్రసంగించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌వైకే అధికారి కిరణ్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా.జగదీశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి ముందు నిలిపిన బైక్ చోరీ

నర్సాపూర్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ చోరీకి గురైంది. వివరాలు ఇలా ఉన్నాయి. నర్సాపూర్ పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన మోహన్ తను అద్దెకు ఉండే ఇంటి ఎదుట తన గ్లామర్ బైక్‌ను శనివారం పార్కు చేశాడు. కాసేపటికి చూడగా బైక్ కనిపించకపోవడంతో సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## విద్యుత్ షాక్‌తో కాడెడ్లు మృతి

హత్నూర, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌కు గురై రెండు కాడెడ్లు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన హత్నూరలో శనివారం ఉదయం జరిగింది. గ్రామానికి చెందిన గొల్ల అర్జున్ తన కాడెడ్లను తన వ్యవసాయ పొలం వద్దకు తోల్కొని వెళ్తున్నాడు. సత్యసాయి వాటర్ పంపుహౌస్ సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై రెండు ఎడ్లు అక్కడికక్కడే మృతి చెందాయి. వీటి విలువ సుమారు లక్షా50వేల ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుపై దర్యాప్తు

వెల్దుర్తి, మార్చి22(ఆంధ్రజ్యోతి) : వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసును శనివారం తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి దర్యాప్తు చేపట్టారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మేల్లూరు గ్రామానికి చెందిన దాసరి బాబు అదే గ్రామానికి చెందిన పిట్ల దేవరాజు, పిట్ల పోచయ్యల మధ్య గురువారం డబ్బుల విషయంలో గొడవ జరగగా, బాబు తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స చేయించుకున్నాడు. శుక్రవారం బాబు ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారు. ఈ మేరకు మేల్లూరు గ్రామంలో తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి విచారణ చేపట్టి సాక్షుల వాగ్మూలాన్ని నమోదు చేశారు. ఆయన వెంట ఎస్‌ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

## రేపు తైబజార్ వేలం

శివ్వంపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన శివ్వంపేట పంచాయతీ తైబజార్ (అంగడి ) బహిరంగ వేలం ఈ నెల 24న నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి పంచాయతీ ప్రత్యేక అధికారి తహసీల్దార్ కమలాద్రి అధ్యక్షతన తైబజార్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనాలనేవారు గ్రామపంచాయతీ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

## పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయండి

● రోడ్డు ప్రమాదాల నివారణపై మరింత దృష్టి సారించాలి

● నెలవారీ సమీక్షలో మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నేరాలు తగ్గేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల ప్రత్యేక దృష్టి సారించి, వాటిని పరిష్కరించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విధులు నిర్వహించే సిబ్బందికి పలు సూచనలు చేస్తూ.. వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. నేర నియంత్రణలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల మరింత దృష్టి సారించి, నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు కట్టడికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని, రాత్రిపూట గస్తీ, బీట్‌లు,పెట్రోలింగ్ నిర్వహించాని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్, తూప్రాన్ డీఎస్పీలు ప్రసన్నకుమార్, వెంకట్‌రెడ్డి, జిల్లా సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు మేలు

● ఏరువాక కేంద్రం సంగుపేట కో-ఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ



మాట్లాడుతున్న రాహుల్ విశ్వకర్మ

కోహీర్, మార్చి 22: (ఆంధ్రజ్యోతి): అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే మేలు జరుగుతుందని సంగుపేట ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ అన్నారు. ఈ మేరకు శనివారం కోహీర్ మండలంలోని పీచేర్యాగడి గ్రామంలో ని రైతు వేదికలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం డీడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వరప్రసాద్, శాస్త్రవేత్తలు రమేష్, స్నేహలత, జహీరాబాద్ డివిజన్ ఏడిఏ భిక్షపతి, మండల వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్, ఏఈవోలు శ్రీనివాస్ సంధ్య మౌనిక సాయి కిరణ్, చరణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన పనులను పరిశీలించిన డీఈవో

జహీరాబాద్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పట్టణంలో నిర్మితమవుతున్న ప్రభుత్వపాఠశాల భవననిర్మాణం పనులను డీఈవో వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 7గదులు 365మంది విద్యార్థులున్నారని, అదనంగా మరో 8 అదనపు గదులు నిర్మిస్తున్నట్లు మండల విద్యాధికారి బస్వరాజ్ డీఈవోకు వివరించారు. అలాగే బాలికల ఉన్నతపాఠశాలను తనఖీలుచేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.

## 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు

గుమ్మడిదల, మార్చి (ఆంధ్రజ్యోతి) : 2024-25 ఆర్థిక సంవత్సరానికి 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నట్లు గుమ్మడిదల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. అర్హులైన రైతులు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవలం మహిళా రైతులు మాత్రమే దీనికి అర్హులున్నారు. మండల స్థాయి కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. దరఖాస్తు ఫారానికి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాల కోసమైతే ఆర్‌సీ, ఒక పాస్ పోర్టు సైజు ఫొటో, సాయిల్ హెల్త్ కార్డు, బ్యాంక్ పాసు పుస్తకం జిరాక్స్‌లు జత చేసి సమర్పించాలన్నారు.

● మునిపల్లి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): సబ్సిడీ వ్యవసాయ పరికరాల కోసం అర్హులైన మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అంజలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కొనసాగుతున్న రిలే దీక్షలు

గుమ్మడిదల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుమ్మడిదల, కొత్తపల్లి, నల్లవల్లి, మంబాపూర్ గ్రామాలలో డంపు యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా చేపట్టిన రిలే నిరాహార దీక్ష 46 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ప్రజాసంఘాల సభ్యులు మాట్లాడుతూ ప్రజా బ్యాలెట్ నిర్వహించగా మెజార్టీ ప్రజలు డంపు యార్డు ఏర్పాటు వద్దంటూ తీర్పును ఇచ్చారని వివరించారు. ప్రభుత్వం అధికారులు ప్రజా తీర్పును గౌరవించి డంపు యార్డ్ ఏర్పాటు విరమించాలని కోరారు.

● నర్సాపూర్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): నల్లవల్లి సమీపంలో డంపుయార్డుకు వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు శ్రీరాంయువసేనా ప్రతినిధులు మద్దతు తెలిపారు. ఈ మేరకు శనివారం దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో యువసేన ప్రతినిధులు వినయ్, రామ్‌నితీష్, దుర్గాప్రసాద్, నవీన్, అజిత్,సందీప్, శ్రీను, ఆనంద్, బాల్‌రాజ్ పాల్గొనగా వారికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోడరాజేందర్ తదితరులు సంఘీభావం తెలిపారు.

## పంటలను పరిశీలించిన ఏవో

సంగారెడ్డి రూరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షాల దృష్ట్యా మండలంలో పలు గ్రామాల్లోని పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి ఝాన్సీలక్ష్మీబాయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డి మండలంలో 3580 ఎకరాల్లో వరి పంట సాగు చేశారని తెలిపారు. పంటలు మొలకదశలోనే ఉన్నందున ఈ వర్షంతో పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని వివరించారు.

## 'తెగులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి'

చిలప్‌చెడ్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): వరి పైరుకు తెగుళ్లు, చీడపీడలు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి సూచించారు. శనివారం మండలం పరిధిలోని సోమక్కపేట గ్రామ పరిధిలోని పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి పైరులో ఆరుతడి యాజమాన్యం ద్వారా నీటి సరఫరా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, విస్తరణ అధికారులు కృష్ణవేణి, దివ్యశ్రీ, రైతులు పాల్గొన్నారు.



సోమక్కపేటలో పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు